6వ తేదీలోగా
ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం బీఎల్వోల ద్వారా వచ్చే నెల 1నుంచి 6వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టరు ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. తిరుపతి కలెక్టరేట్ నుంచి సోమ వారం సాయంత్రం ఆయన నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు హాలులో మాట్లాడారు.

2

పారదర్శంగా పింఛన్ల పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో మే నెల కు సంబంధించి సామాజిక పెన్షన్లను పారదర్శకంగా పంపిణీ చేయునట్లు జిల్లా కలెక్టర్ షన్మోహన్ చెప్పారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 2,72,864 మందికి వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేయాల్సి ఉందన్నా రు. ఎన్నికల నేపథ్యంలో ఈసారి ఈ పెన్షన్ల పంపిణీ విధా నంలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా 1,92,021 మందికి బ్యాంకు ఖాతాలో ఉన్నట్లు గుర్తించామని వారికి మే నెలలకు సంబంధించి పెన్షన్లను బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. బ్యాంకు ఖాతాలు లేని 80,843 మందికి సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ నగదును ఇంటికి వెళ్లినేరుగా అందివ్వడం జరుగుతుందన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 30 ఏప్రిల్ 2024 8పేజీలు

బిజెపికి వంతపాడే
కూటములను ఓడించండి

టీటీడీని నిలువు దోపిడీ చేస్తున్న వైసిపికి బుద్ధి చెప్పండి

ఇండియా బ్లాక్ అభ్యర్థి పి.మురళి గెలుపుతోనే తిరుపతి అభివృద్ధి సాధ్యం

- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

దేశంలో దళిత, మహిళ,మైనార్టీ, గిరిజనులపై దాడులు చేస్తూ, అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులకు గురిచేస్తున్న భారతీయ జనతా పార్టీని దానికి అంట కాగుతున్న వైసిపి ,టిడిపి కూటములను,ఓడించి ఇండియా బ్లాక్ తరపున పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి మీ మురళిని గెలిపించాల్సిందిగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పేర్కొన్నారు. సోమవారం సుందరయ్య నగర్ లో సిపిఐ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి మురళి గెలుపుకోసం , ఆయన , సిపిఎం నేత మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డిలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో

రాజ్యాంగం లేకపోతే దేశం కుక్కలు చింపిన విస్తరే

– 'ఎన్నికలు– వర్తమాన పరిస్థితి'పై బివి రాఘవులు

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సిపి, ప్రతిపక్షంలో ఉన్న టిడిపి కూటమి రెండూ బిజెపి పక్షానే ఉన్నాయని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రధాన పోటీ ఇండియా కూటమి, బిజెపి మధ్యేనని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు చెప్పారు. రాజ్యాంగమే లేకపోతే దేశం కుక్కల చింపిన విస్తరి అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

2

తిరుపతి జిల్లాలో
18,12,980మంది ఓటర్లు

పురుషులు-8,83,330... స్త్రీలు-9,29,466

అత్యధికం చంద్రగిరి... అత్యల్పం సత్యవేడు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లాలో మొత్తం 18,12,980 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 8,83,330 మంది కాగా... స్త్రీలు 9,29,466మంది... ఇతరులు 184మంది ఉన్నారు. అత్యధికంగా చంద్రగిరిలో 3,15,159మంది ఓటర్లు ఉండగా... అత్యల్పంగా సత్యవేడులో 2,15,385మంది ఓటర్లు ఉన్నారు. ఈ నెల 25వ తేదీ నాటికి తయారు చేసిన ఓటర్ల తుది జాబితాను తిరుపతి కలెక్టరు ప్రవీణ్ కుమార్ సోమవారం విడుదల చేశారు. ఈ జాబితా వివరాలను మీడియాకు తెలియచేశారు. అధికారుల నివేదిక ప్రకారం నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే... గూడూరులో పురుషులు 1,19,164మంది, స్త్రీలు 1,26,007మంది, ఇతరులు 34మంది... మొత్తం 2,45,205మంది ఉన్నారు. సూళ్లూరుపేటలో పురుషులు 1,18,094మంది, స్త్రీలు 1,24,492మంది, ఇతరులు 24... మొత్తం 2,42,610 మంది ఉన్నారు. వెంకటగిరిలో పురుషులు 1,18,888మంది, స్త్రీలు 1,24,690 మంది, ఇతరులు నలుగురు... మొత్తం 2,43,610 మంది ఉన్నారు. చంద్రగిరిలో పురుషులు 1,52,988 మంది, స్త్రీలు 1,62,109 మంది, ఇతరులు 62మంది... మొత్తం 3,15,159మంది ఉన్నారు. తిరుపతిలో పురుషులు 1,49,846మంది, స్త్రీలు 1,52,622మంది, ఇతరులు 35మంది... మొత్తం 3,02,503మంది ఉన్నారు. శ్రీకాళహస్తిలో పురుషులు 1,19,973మంది, స్త్రీలు 1,28,549మంది, ఇతరులు 14మంది... మొత్తం 2,48,536మంది ఉన్నారు. సత్యవేడులో పురుషులు 1,04,377మంది,

2లో

తిరుపతి జిల్లా బరిలో 156మంది

శాసనసభకు 133... పార్లమెంటుకు 23 - అత్యధికంగా తిరుపతిలో 46మంది

విశాలాంధ్ర-తిరుపతి: వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల బరిలో మిగిలిన అభ్యర్థుల తుది జాబితా తిరుపతి కలెక్టరు ప్రవీణ్ కుమార్ సోమవారం ప్రకటించారు. తిరుపతి జిల్లాలో మొత్తం 156 మంది బరిలో మిగిలారు. ఇందులో ఏడు శాసనసభ స్థానాలకు కలిపి 133మందిబరిలోఉండగా... తిరుపతి పార్ల మెంటుకు సంబంధించి 23మంది అభ్య ర్థులు బరిలో మిగిలారు. శాసనసభ స్థానాల్లో అత్యది ,కంగా తిరుపతిలో 46మంది బరిలో ఉండగా... అత్యల్పంగా సూళ్లూరుపేటలో 9మంది ఉన్నారు.

ఇంటివద్దకే ఫించన్

- కమిషనర్ అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో మే నెల 1వ తారీఖున ఫిం చను బట్వాడా చేయడానికి కొన్ని సూచనలు జారీ చేయడం జరిగినదని, ఇందులో భాగంగా వృద్ధాప్యం వలన మంచానికే పరి మితమైన, దివ్యాం గులు, డయా లసిస్, తలసేమియా ఫించను

2

మంత్రి పెద్దిరెడ్డి గ్రామంలో
దౌర్జన్య కాండ

10 బీసీవై పార్టీ వాహనాలు ధ్వంసం

7

భావితరాల భవిష్యత్తు కోసం
ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందాం

- సినీ నటుడు బాలకృష్ణ

విశాలాంధ్ర- చిత్తూరు: భావితరాల భవిష్యత్తు కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని సినీ నటుడు తెలుగుదేశం పార్టీ నేత నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం ఆయన పూతలపట్టు, చిత్తూరు నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనతో అభివృద్ధి కుంటుపడిపోయిందని, అన్ని వ్యవస్థలు నిర్వీర్య మయ్య అన్నారు. రాష్ట్ర ప్రగతి భావితరాల భవిష్యత్తును కాపా డుకోవాలంటే రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్య ర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ అరా చక పాలనకు స్వస్తి చెప్పాలంటే వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థు లకు ప్రజలు మద్దతు పలకలన్నారు అన్నారు. ఈ కార్యక్ర మంలో చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద రావు, చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్, పూతల పట్టుఅభ్యర్థిమురళీమోహన్‌టిడిపినేతలుకార్యకర్తలుపాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా సిద్ధమైన నేపథ్యంలో నోడల్ అధికారులు వారి సంబంధిత విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, టైం లైన్ మేరకు పూర్తి సన్నద్ధతతో ఉండాలన్నారు. ముందుగా ఈవీఎం సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పక్కాగా చేపట్టాలన్నారు. ఈవీఎం సెకండ్ ర్యాండమైజేషన్ మే 1న ఆర్వోల పరిధిలో జరగాల న్నారు. ఈవీఎం కమిషనింగ్ మే 3, 4 తేదీలలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. హోం ఓటింగ్, ఈటీపీబీపీఎస్ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం లేకపోతే దేశం కుక్కలు చింపిన విస్తరే

(మొదటి పేజీ తరువాయి) తిరుపతి యశోదనగర్‌లోని వేమన విజ్ఞానకేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో 'ఎన్నికలు-వర్తమాన పరిస్థితి' అంశంపై సోమవారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బివి రాఘవులు మాట్లాడుతూ 2014 రాష్ట్ర విభజనతో ఏపీకి అన్యాయం జరిగిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను తుంగలో తొక్కిందన్నారు. అయినా రాష్ట్రంలోని టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు మోడి ప్రభుత్వానికి సాగిలపడుతున్నాయని ధ్వజమెత్తారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి, వైసిపితో పోటీ పడుతున్నట్లు నటిస్తున్నారని, వాస్తవానికి షాడోబాక్సింగ్‌లో కొట్టుకుంటారు కానీ ఎవ్వరికీ దెబ్బలు తగలవన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటంలో టిడిపి, వైసిపి ఏమి చేయలేదన్నారు. ప్రాణత్యాగాలతో ఏర్పడిన ప్లాంట్ కోసం పోరాడుతున్నది కమ్యూనిస్టేలే అని గుర్తు చేశారు. అమరావతి రాజధానిలో తుమ్మచెట్లు మొలుస్తున్నాయన్నారు. గతంలో ఐదేళ్ల పాలనలో ఉన్న టిడిపి, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఏదీ రాజధానిని అభివృద్ధి చేయలేదన్నారు. రాజధాని పేరుతో టిడిపి భూములను కబ్జా చేసిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి రాజధాని ప్రాంతంలో తాను కబ్జా చేసేందుకు భూములు లేకపోవడంతో విశాఖకు వెళ్లాలంటున్నాడన్నారు. ఈ మూడు పార్టీలనూ ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందన్నారు. సిఎఎకు వైసిపి, టిడిపిలు రెండూ మద్దతు ఇస్తున్నాయన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా బిజెపి ముస్లీం రిజర్వేషన్లు తీసేస్తామని ప్రకటిస్తే, టిడిపి, వైసిపిలు వ్యతిరేకించకపోవడం శోచనీయమన్నారు. పౌరసత్వ చట్ట సవరణ పేరుతో దేశ్యాప్తంగా ఒకే మతం, ఒకే యూనిఫాం, ఒకే ఫుడ్ అనేలా బిజెపి వ్యవహరిస్తోందన్నారు. ఆఖరికి తిండి, బట్ట, పెళ్లిమీద కూడా ఆంక్షలు విధిస్తున్నారని, ప్రజల జీవితాన్ని, ఇంటిని కూడా బిజెపి నియంత్రిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం, భూమాఫియా ఎక్కువయ్యిందని, వాటి ద్వారా దోచుకున్న డబ్బుతో ఎన్నికల్లో ప్రలోభాలకు దిగుతున్నారన్నారు. ఆఖరికి తిరుమల వెంకటేశ్వర స్వామికీ అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి నాయకులకు దేవుని హుండీపై భక్తి ఎక్కువని ఎద్దేవా చేశారు. మాజీ ఎంపి పి.మధు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ప్రస్తుత పరిస్థితులు రాబోవు రోజుల్లో పోరాడే శక్తులకు ఊతం ఇచ్చేలా ఉన్నాయన్నారు. ఎన్నికల బాండ్ల కుంభకోణం చాలా పెద్దదని, ఇందులో ఏకంగా కేంద్ర ప్రభుత్వంలోని క్యాబినెట్ మొత్తం ఉండటం దారుణమన్నారు. ప్రశ్నించే వారిపై ఈడీ, సిబిఐ దాడులు ఎక్కువయ్యాయన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా 28 రాజకీయ పార్టీలు ఒక్కటై, ఇండియా ఫోరంగా ఏర్పడి మోడీని ఎదిరిస్తున్నాయన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హరినాథరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలు చాలా కీలకమన్నారు. దేశంలో రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఇండియా కూటమి తిరుపతి ఎంపి అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ మాట్లాడుతూ వైట్‌హౌస్ రాజకీయాల వల్ల గతంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ విడిపోయాయని, దీంతో బిజెపి అధికారంలోకి వచ్చి దేశాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. ప్రధాని మోడీకి ప్రతిరోజూ మేకప్ ఖర్చే 20వేలని, ఆయన డ్రస్సుల వ్యయం 50 కోట్లన్నారు. తిరుపతి సిపిఐ అభ్యర్థి పి.మురళి, సిపిఎం జిల్లా కార్య దర్శి వందవాసి నాగరాజు, నాయకులు టి.సుబ్రమణ్యం, ఆర్‌పిఐ అధ్యక్షులు అంజయ్య పాల్గొన్నారు.

18,12,980మంది ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి) స్త్రీలు 1,10,997, ఇతరులు 11మంది... మొత్తం 2,15,385మంది ఉన్నారు. కాగా ఈ ఏడాది జనవరి 22వ తేదీ నుంచి ఈ నెల 25వ తేదీ వరకు తిరుపతి జిల్లాలో 50,127మంది ఓటర్లను చేర్చగా... 16,205మంది ఓటర్లను తొలగించారు. ఇక తిరుపతి జిల్లాలో సర్వీసు ఓటర్లు 862మంది, ప్రవాస భారతీయ ఓటర్లు 291మంది, పీడబ్ల్యూడీ ఓటర్లు 24,596మంది ఉన్నారు. మన జిల్లాలో 85ఏళ్లు పైబడిన ఓటర్లు 7,924మంది ఉన్నారు. ఇక వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం తిరుపతి జిల్లాలో 22,416మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.పోలింగ్ కేంద్రాల వివరాలివీ...తిరుపతి జిల్లాలో మొత్తం 2,140 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే... గూడూరులో 294, సూళ్లూరుపేటలో 304, వెంకటగిరిలో 299, చంద్రగిరిలో 397, తిరుపతిలో 274, శ్రీకాళహస్తిలో 293, సత్యవేడులో 279 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. 696 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు తిరుపతి జిల్లాలో 696 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గూడూరులో 108, సూళ్లూరుపేటలో 90, వెంకటగిరిలో 58 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. చంద్రగిరిలో 202... వీటితో పాటు ఇక్కడ అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 15 ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇక తిరుపతిలో 86, శ్రీకాళహస్తిలో 80, సత్యవేడులో 72 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అదికారులు గుర్తించారు.

ఇంటివద్దకే ఫించన్

(మొదటి పేజీ తరువాయి) దారులు మొత్తము 5215 మందికి సచివాలయ సిబ్బంది ద్వారా మే నెల 1వ తారీఖున ఇంటి వద్దకే ఫించను ఇవ్వడం జరుగుతుందని, అలాగే మిగిలిన 14242 మంది ఫించనుదారులకు వారి యొక్క ఆధార్ నెంబర్ కు అనుసంధానం అయిన ఖాతాకు జమ చేయడం జరుగుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. కావున పై విషయాన్ని గమనించి ఫించనుదారులు అందరూ సచివాలయం వద్దకు ఎవ్వరూ వెళ్ళరాదని, ఒకవేళ ఫించనుదారు బ్యాంకు ఖాతాకు ఫించను నగదు జమకాని ఎడల సంబంధిత సచివాలయ సిబ్బంది 2, 3 తేదీలలో మీ ఇంటి వద్దకే వచ్చి ఫించను నగదు పంపిణీ చేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

జిల్లాలో 11.914 మందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 11,914 మందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో నామినేషన్ల పర్వం దాదాపు పూర్తి అయిపోయిందని పోలింగ్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు చెప్పారు. ఈ జిల్లాలో ఇతర జిల్లాలకు చెందిన మరో 4633 మంది ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తున్నారని, వారికి తమ సొంత ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఐదవ తేదీ నుంచి ఉద్యోగస్తులందరూ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవచ్చని తెలిపారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి 3,4, తేదీల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పేపర్లు తయారీ ఈవిఎంల మరమ్మత్తుల పనులను వేగవంతం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 596 మంది ఇంటి వద్దనే ఓటు వేస్తామని అంగీకరించారని ఆ ప్రక్రియను 6, 7 తేదీల్లో పూర్తి చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 16,40,202 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 8,00,670 మంది పురుషులు, 8,34,000 మంది మహిళలు, 132 మంది ఇతరులు ఉన్నట్లు వివరించారు.

ఎన్డీయే కూటమి నేతల మాటలు నమ్మకండి

- బియ్యపు పవిత్రారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అబద్ధపు హామీలు ఇచ్చే ఎన్డీయే కూటమి నేతలు మాటలు నమ్మ వద్దని వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి కోరారు. శ్రీకాళహస్తి పట్టణం 33వ వార్డు ప్రాజెక్టువీధిలో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన తండ్రి బియ్యపు మధుసూదనరెడ్డి చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించారు. ఈ అభివృద్ధి కావాలంటే తన తండ్రి బియ్యపు మధుసూదనరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. తన తండ్రి బియ్యపు మధును గెలిపిస్తే అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని పవిత్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు జైకృష్ణారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, మునస్వామి, శంకర్, సతీష్ రెడ్డి, సుకుమార్, పురుషోత్తం గౌడ్, మునిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : హెల్పింగ్ హాండ్స్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులను సోమవారం పంపిణి చేసింది. శ్రీకాళహస్తిలోని బజారు విది నందు ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రతి నెల నిత్యవసర సరుకులను హెల్పింగ్ హాండ్స్ సంస్థ అందజేసింది. 148వ నెల సేవా కార్యక్రమాన్ని హెల్పింగ్ హాండ్స్ అధినేత మునీర్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్ పాల్గొని ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్య అవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికిపాటి రమేష్, సంస్థ అధినేత మునీర్ భాష మాట్లాడుతూ.. గత 148 ఎనిమిది నెలలుగా హెల్పింగ్ హాండ్ సంస్థ ద్వారా తాము ప్రతి నెల ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తూ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పనిచేసుకోలేని ప్రత్యేక ప్రతిభావంతులకు, ఏదైనా వ్యాపారం పెట్టించి, వారి కాళ్లపై వారు ఆధారపడే విధంగా కార్యాచరణ చేయాలని ఉద్దేశంతో ఉన్నామని, త్వరలోనే వాటిని కార్యాచరణ దాల్చి ప్రత్యేక ప్రతిభావంతులకు జీవనాధారం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబా ఫరీద్, న్యాయవాది రాజేశ్వరరావు, హరిబాబు, కంటఉదయ్, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా బరిలో 156మంది

(మొదటి పేజీ తరువాయి) సార్వత్రిక ఎన్నికల కోసం తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఏడు శాసనసభ స్థానాలకు 200మంది నామినే షన్లు దాఖలు చేయగా... అందులో 47 నామినేషన్లు వివిధ కారణాలతో అధికారులు తిరస్కరించారు. మిగిలిన వారిలో 20మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. పార్లమెంటు విషయానికి వస్తే మొత్తం 27మంది నామినేషన్లు దాఖలు చేయగా... అందులో మూడు నామినేషన్లు అధికారులు తిరస్కరించారు. ఒకరు నామినేషన్ ఉపసంహరించుకున్నారు. నియోజవర్గాల వారీగా పరిశీలిస్తే... గూడూరులో 14మంది, సూళ్లూరుపేటలో 9మంది, వెంకటగిరిలో 10మంది, చంద్రగిరి 24మంది, తిరుపతి 46మంది, శ్రీకాళహస్తిలో 15మంది, సత్యవేడులో 15మంది శాసనసభ బరిలో మిగిలారు. గూడూరులో ఒకరు, సూళ్లూరుపేటలో 5మంది, చంద్రగిరిలో ఇద్దరు, తిరుపతిలో ఇద్దరు, శ్రీకాళహస్తిలో 8మంది, సత్యవేడులో ఇద్దరు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. వెంకటగిరిలో ఎవరూ నామినేషన్లు ఉపసంహరించుకోలేదు.

బంగారు వ్యాపారస్తులతో నేదురు మల్లి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి మున్సిపాలిటీలో వార్డు 18 బజారువీధి లో శ్రీ రామ మందిరం లో బంగారు అంగడలు కు సంబంధించిన వ్యాపారస్తులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా.. వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి . ఈ కార్యక్రమంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి కి జనార్ధన్ రెడ్డి గారు,రాజ్యలక్ష్మిమ్మ ఎంత అభివృద్ధి చేశారో మీ అందరికి తెలుసు అని చెప్పారు. మీరందరూ ఈ ఎలక్షన్లో అత్యధిక మెజార్టీ గెలిపిస్తే ఈ 5 సంవత్సరాలు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని అని చెప్పారు. మీ యొక్క ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు

ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ఇంటింటి ప్రచారంలో మేరిగ రేవంత్

విశాలాంధ్ర - గూడూరు : ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తి పట్టణ ప్రజలను కోరారు. గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో వార్డు ఇంచార్జ్ కొండూరు అశోకగజపతి రాజు ఆధ్వర్యంలో వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ చేవూరు విజయమోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాసిన నాగులు,పట్టణ అధ్యక్షులు బొమిడి శ్రీనివాసులు, నందిమండలం బాలకృష్ణ రాజు లతో కలిసి మేరిగ మురళీధర్ మద్దతుగా అయన కుమారుడు రేవంత్ చక్రవర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరిందన్నారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను 99శాతం పైగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలుచేసి ప్రజలలో నమ్మకాన్ని పెంచుకున్నారని తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేరిగ మురళీధర్ ను, తిరుపతి ఎంపీగా పోటీ చేస్తున్న మద్దిల గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమూరు సురేష్ రెడ్డి, బాలిబోయిన రమేష్, రుద్రరాజు శ్రీనివాసులు రాజు, బుజ్జా మాధవ్, షేక్ సుభాన్, అల్తాఫ్, రఫీ, జయరామయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే పట్టణ అభివృద్ధి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన మైనార్టీ యువ నాయ కులు సయ్యద్ సుహేల్ భాష ఆధ్వర్యంలో టిడిపి జనసేన నాయకులు సోమవారం రోజున ఇంటింటా ప్రచారాన్ని నాగుపాళ్యం చర్చి వీధి ప్రాంతాల్లో నిర్వహించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరఫున ఎమ్మె ల్యేగా పోటీ చేస్తున్న చల్లా రామచంద్రారెడ్డిని ఎంపీగా పోటీ చేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డిని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా సయ్యద్ సుహేల్ భాష మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని కోరుతున్నా మన్నారు గతంలో కోట్లాది రూపాయలు మున్సిపల్ నిధులుగా ఏర్పాటు చేసి పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు అంతేగాక నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కావాలన్నా మహిళా సంక్షేమం అభివృద్ధి జరగాలన్న రైతులకు సంక్షేమ లభించాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సి ఉందన్నారు రాజధాని పూర్తి కావాలన్నా పోలవరం పూర్తి కావాలన్నా ఎన్డీఏ కూటమి సంబంధించిన అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు పట్టణంలోని అన్ని వర్గాల వారు ఒకే దాటిపైకు వచ్చి మే పద్మన్న ఎండియ కూటమి అభ్యర్థులుకు ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సద్దాం హుస్సేన్ అబ్బాస్ గిరి ఫయాజ్ అనీష్ ఖాదీర్ రఫీ తతలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన యువకులు

శ్రీకాళహస్తిలో గెలుపు ఖాయం : బొజ్జల

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట పట్టణంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది యువకులు ఆదివారంతెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారని తెలిపారు. రేణిగుంట ఎస్టేట్ నుండి చెక్ పోస్ట్ వై కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కు భారీగా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమి భారీ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు, బిజెపి నాయకులు కోలా ఆనంద్ టిడివి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్‌ని కలిన ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర -తిరుపతి : గిరిపురం నందు ప్రచార సమయంలో జరిగిన దాడి ఘటనకు సంబంధించి తిరుపతి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ని కలిసి జరిగిన ఘటనను పూర్తిగా వివరించిన కూటమి తిరుపతి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు , తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ , తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ గారు, జనసేన పార్లమెంట్ అధ్యక్షుడు హరిప్రసాద్ , జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ , రాష్ట్ర నాయకులు భాస్కర్ యాదవ్ గారు, ఊకా విజయ్ కుమార్ , లీగల్ సెల్ రాష్ట్ర జిల్లా నాయకులు బాల సుబ్రహ్మణ్యం నాయుడు గారు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిలివేటి సుడిగాలి పర్యటన

- ఊపొందుకున్న వైకాపా ప్రచారం

విశాలాంధ్ర - దొరవారిసత్రం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సోమవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ముందుగా దొరవారిసత్రం మండల పరిధిలోని సింగనాలతో గ్రామం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఫ్యాను గుర్తుకు తమ ఓట్లను వేసి సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా తనను, తిరుపతి ఎంపీగా గురుమూర్తిను ఆశీర్వదిం చాలని ఆయన కోరారు. సింగనాలతూరు, కటవపల్లి, పూల తోట, కల్లూరు, శ్రీధనమల్లి, తొగరామూడి, మీ జూరు, మినమలమూడి, తదితర గ్రామాల్లో కిలివేటి సంజీవయ్య, సూళ్లూరుపేట చెంగా లమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని చేశారు. వీరితోపాటు వైకాపా నాయకులు మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సర్పంచులు గోపిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాయకులు మునస్వామి నాయుడు, ప్రసాద్ నాయుడు, ప్రసాద్ రెడ్డి, పిల్లి చంగయ్య, జడ్పిటిసి రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు వైసీపీతోనే సాధ్యం

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : సంక్షేమ పథకాలు వైసీపీ తోనే సాధ్యమని మరోసారి వైసీపీని గెలిపించాలని డిప్యూటీ సీఎం నారా యణస్వామి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తూగుం ద్రం పంచాయతీ లోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాలంటే తిరిగి అమలు చేయాలంటే వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని అన్నా రు. సీఎం జగన్ రాష్ట్రానికి అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని 2024 ఎన్ని కల్లో ఓటు వేసి గంగాధర నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి అయినా నా కుమార్తె కృపా లక్ష్మికి, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పూర్ణచం ద్రారెడ్డి, తూగుంద్రం పంచాయతీ సర్పంచ్ శ్రీ బాబు, ఎంపీటీసీ వాణిశ్రీ కేశవులు, స్థానిక నాయకులు రాజేంద్రరెడ్డి, లోకనాథ్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, జాన్ సుందరం, చిట్టి బాబు, ఇష్తకర్అల్లి, అల్తాఫ్, యేసు, అన్వర్, పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో సోదాలు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసి విజయానంద రెడ్డి కార్యాలయంలో సోమవారం ఫ్లయింగ్ స్కోడా అధికారులు సోదాలు నిర్వహించారు. వైసీపీ కార్యాల యంలో నగదు పంపిణీ చేస్తున్నట్లు సి విజిల్ యాప్ ద్వారా సమాచారం రావడంతో డెప్యూటీ కలెక్టర్ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్య ంలో ఈ సోదరులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్యాల యంలో ఉన్న రూ.6.50 లక్షల నగదును సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో పలువురు అధికారులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న కె.వి నాయుడు

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని నెలబల్లి పంచాయతీ టెంకాయ తోపు గ్రామంలో ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ శ్రీ మద్దతుగా ప్రతి ఇంటి ఇంటికి కారపత్రాలు అందజేసి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ 2024 మే 13 వ తేదీ సార్వత్రిక ఎన్నికలలో నెలవల విజయ్ శ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గం అధిక మెజారిటీతో గెలుపొంది నారా చంద్రబా బు నాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలని కె.వి నాయుడు తెలిపారు. తిరుపతి పార్లమెంట్ ఎంపీ వెలగపల్లి వరప్రసాద్ కు పుష్పం గుర్తుపై ఒక ఓటు సైకిల్ గుర్తు ఒక ఓటు వేసి అధిక మెజార్టీతో గెలుపొందించాలని కె.వి నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్ళుగా చూస్తే చంద్రబాబు నాయుడు మళ్ళీ సీఎం చేసుకోవాలని కె.వి నాయుడు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో %చీ% .లోకేష్ గౌడ్, సుబ్రహ్మణ్యం గౌడ్, గురుమూర్తి గౌడ్, రఘు, పండు, వెంకటేష్, నవీన్, ముని బాబు, తిలక్ బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో 100 కుటుంబాలు వైసిపీలో చేరిక

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మున్సిపాలిటీ ఏటీగడ్డ ఇండ్లు, జగనన్న లే ఔట్ కు సంబంధించిన దాదాపు 100 కుటుంబాలు సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జనరంజిక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ ని మరోసారి సీఎంగా గెలిపించుకుందామని ఎమ్మెల్యే వెంకటేగౌడ కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,పట్టణ కన్వీనర్ ఎస్ కె ఎస్ జాఫర్,నాయకులు మండిసుధ,మురళీకృష్ణ,రమేష్ రెడ్డి,క్యూ డి ఎస్ రాజేష్ తదితరులు పాల్గున్నారు.

ఎమ్మెల్యేగా మా తండ్రి థామస్, ఎంపీగా ప్రసాదరావును గెలిపించండి

- థామస్ కుమారుడు రాహుల్ పిలుపు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు ఎమ్మెల్యేగా మా తండ్రి డాక్టర్ థామస్ను అదేవిధంగా చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాదరావును సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని డాక్టర్ థామస్ కుమారుడు రాహుల్ ఓటర్లను కోరారు.. సోమవారం మండలంలోని అమ్మపల్లి కృష్ణాపురం పొన్నగల్లు గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ చెంగల్రా యాదవ్ మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ, ఓటర్లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి జరుగుతుందని, యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు వస్తుందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. అనంతరం రాహుల్ ని సాలువుల కప్పి పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి జనార్దన్ రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, బీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమలనాద్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్, టిడిపి నాయకులు భద్రరాజు, గణేష్ రాజు, అన్నమలై, సోమశేఖర్ యాదవ్, లక్ష్మణ్ రాజు, రామ చంద్ర రాజు, పొద్దుటూరు రాజా సురేష్,, జీడి నెల్లూరు జనసేన.ఇన్చార్జి పొన్నా యుగంధర్ , జనసైనికులు రాఘవ, శోభన్ బాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు బరిలో పోటీ చేస్తున్న ఎనిమిది మంది అభ్యర్థులు

విశాలాంధ్ర - పుంగనూరు: 2024 సార్వత్రిక ఎన్నికల్లో పుంగనూరు నుండి ఎనిమిది మంది అభ్యర్థులు బరిలో నిలబడి పోటీ చేస్తున్నారు వారిలో ఎన్ డి ఏ కూటమి తరపున టిడిపి నుండి చల్లా రామచంద్రారెడ్డి వైయస్సార్ పార్టీ తరఫున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున మురళీమోహన్ యాదవ్ బహుజన సమాజ పార్టీ నుండి వసంతపల్లి సురేష్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ నుండి కె ఎస్ అన్వర్ భాష బీసీవై పార్టీ నుండి బోడె రామచంద్ర యాదవ్ పోటీ చేస్తుండగా స్వతంత్రులుగా ఐ నాగేశ్వరరావు జిరామయ్య ఇద్దరూ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు ఎన్నికల అధికారి మధుసూదన్ రెడ్డి మీడియాకు తెలియజేయడం జరిగింది.

ఇళ్ల వద్దనే పింఛను పంపిణీ చేస్తాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: సామాజిక భద్రత పింఛన్లు లబ్దిదా రులకు ఇళ్ల వద్దనే పంపిణీ చేస్తామని తొట్టంబేడు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆధార్ కి లింకు అయిన వారికి ఖతాలో జమ చేస్తామన్నారు. దివ్యాంగులు, వయోవృద్దులు, మంచానికి పరిమితమైన వారికి సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి అందచేస్తారని ఆయన తెలిపారు. ఎవరూ సచివాల యాల వద్దకు రావాల్సిన అవసరం లేదన్నారు. తొట్టంబేడు మండలంలో మొత్తం 6,728 మందికి గాను 4,832 మందికి ఖాతాల్లో పింఛను జమ చేస్తామన్నారు. మిగిలిన 1,896 మందికి మే నెల 1వ తేదీన ఇంటి వద్దకే వచ్చి సచివాలయం సిబ్బంది పంపిణీ చేస్తారన్నారు.

టిడిపితోనే బీసీల అభివృద్ధి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితోనే సాధ్యం

- టిడిపి మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్రంలో బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తోనే సాధ్యమని టిడిపి మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద అన్నారు. సోమవారం పట్టణంలో టిడిపి జనసేన బిజెపి కూటమి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భ ంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బీసీలు బలహీన వర్గాలు కాదు..బలమైన వర్గాలని చేసి చూపించిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తర్వాత చంద్రబాబు నాయుడు పెద్దఎత్తున బీసీ సోదరులను ప్రోత్సహిం చారని తెలిపారు. బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బీసీల అభ్యున్నతికి కోసం 10 అంశాలతో బీసీ డిక్లరేషన్ ను ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్రం లో టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారం చేపట్టిన వెంటనే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు, సామాజిక పెన్షన్ నెలకు 4000 కి పెంపు, బీసీల కోసం .ప్రత్యేక రక్షణ చట్టం, సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి బీసీల హక్కులు కాపాడేలా చర్యలు తీసుకుంటుందని బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు గతంలో మాదిరిగా 34 శాతానికి పెంపు, బీసీల ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరణ, చట్టపరంగా కులగణన నిర్వహణ, చంద్రన్న బీమాను పదిలక్షలకు పెంపు, పెళ్ళికానుకలు లక్షకు పెంపు, శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు ,. విద్యా పథకాలు పునరుద్ధరణ. , బీసీ భవనాలు కమ్యూనిటీ హాల్ ల నిర్మాణాలు ఏడాదిలో పూర్తి వంటిఅంశాలను అమలు చేస్తారని తెలిపారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీల సంక్షేమం ఒక బూటకం అని విమర్శించారు. స్థానికసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16వేల మంది బీసీలకు పదవులు దూరం చేశారన్నారు. 75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారని ఆరోపించారు. బీసీ నేతలపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి వేధించారన్నారు. వైసీపీ ప్రభుత్వం లో అప్పట్లో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లన్నింటినీ రద్దు చేసి మళ్లీ అదే పేర్లతో కొత్తగా 56 బీసీ కార్పొరేషన్లకు 56 మంది ఛైర్మన్లు 672 మంది డైరెక్టర్లు ను నియమించి ఉత్సవ విగ్రహాలు చేశారన్నారు. 2020 డిసెంబరు 17వ తేదీన వీరి నియామకం జరిగిందని, బీసీ ఛైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోడానికి కనీసం కుర్చీలు, విధులు నిర్వహించడానికి కార్యాలయాలు లేవని విమర్శించారు.. దయచేసి బీసీ సోదర, సోదరీమణులందరూ ఆలోచించి మరలా బీసీలకు పూర్వ వైభవం రావాలంటే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మళ్లీ గోపాలన్న పాలన రావాలంటే మే 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ కూటమి ని గెలిపించుకోని తద్వారాశ్రీకాళహస్తినియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు.

ఇంటింటా ప్రచారం చేపట్టిన టిడిపి అభ్యర్థి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు రూరల్ మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో సోమ వారం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, జనసేన నేతలు దయారాం, పుష్ప, బీజేపీ ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఉమ్మడి పార్టీల నేతల తో కలిసి ప్రజాగళం - ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు టిడిపికి ఓట్లు వేసి గెలిపిస్తామని, తమ గ్రామాల్లో మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని విన్నవించారు. ప్రజలకు కరపత్రాలను అందించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు చంద్ర ప్రకాష్, జిల్లా సమన్వయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు దేవరాజులు నాయుడు, మండల అధ్యక్షుడు శశికర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

టొయోట రుమియాన్ కొత్త గ్రేడ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం), అధికారికంగా టొయోటా రూమియన్ కొత్త గ్రేడ్ ఆవిష్కరించినట్లు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన విలేకర్లుతో మాట్లాడుతూ జి-ఏటీ ధరతో పాటు ఈ -సిఎన్ జి బుకింగ్‌లను తిరిగి తెరిచమన్నారు. కొత్తగా విడుదల చేసిన జి-ఏటి వేరియంట్ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన ప్రీమియం, బాహ్య డిజైన్‌తో రూమియాన్ మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నామన్నారు. ఈ వాహనాలు ఎక్స్-షోరూమ్ ధర రూ. 13,00,000తో మే 5 నుండి డెలివరిలు ప్రారంభమవుతాయని తెలిపారు. వినియోగదారులు రూ. 11,000/- బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్‌లలో ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు అని తెలిపారు. వినియోగదారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని పాకాల గ్రామపంచాయతీ కరీం తుల్లా బాద్ నందు సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. వచ్చే నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికలలో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి పులివర్తినానిని ఎమ్మెల్యేగా, దగ్గు మళ్ళ ప్రసాదరావు ను ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాలప్ప, డేవిడ్ సురేష్, రాజేంద్ర, రంజిత్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వైయస్సార్ మేనిఫెస్టో ఉపయోగం

- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: సార్వత్రిక 2024 ఎన్నికలు సమీపిస్తున్న వేళ పుంగనూరు నుండి వైయస్సార్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోమవారం రోజున పట్టణంలోని చింతల వీధి కుమ్మరి వీధి తూర్పు పాలెం బజారు వీధిలో పార్టీ నాయకులు కార్యకర్తలు చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ఇంటింటా తిరుగుతూ ప్రజలతో మమేకం అవుతూ వైఎస్సార్ పార్టీ తరఫున ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల సంక్షేమ అభివృద్ధికి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడు తుందన్నారు. మీకోసం మేనిఫెస్టో ప్రకటించిన వైయస్సార్ పార్టీకి మే 13న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరడం జరిగింది పట్టణంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అనేక కోట్లు రూపాయలు ఖర్చు చేయడ జరిగిందన్నారు. రోడ్లు మురుగునీటి కాలువలు వీధిలైట్లు త్రాగునీరు మంచినీటి పథకాలు అన్ని ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు గత ప్రభుత్వాలు ప్రజలుకు కావాల్సిన మౌలిక వసతులపై దృష్టి పెట్టకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేసే వారన్నారు నీరు లేక పట్టణంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా ఉండేది కాదని మన ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రజలకు అన్ని మౌలిక వసతులు అందుతున్నాయన్నారు పట్టణ పరిధిలో గోకుల్ ఏరియాలో మున్సిపల్ పార్కు ఏర్పాటు చేయడంతో పాటు పుంగమ్మ చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యంగా ఉండేలా గా కృషి చేయడం జరిగిందన్నారు రైతుల సంక్షేమం కోసం లో వోల్టేజ్ సమస్య లేకుండా ఎక్కడ చూసినా నూతన సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు ఎన్నో ఏళ్లుగా ఇండ్లపైన ప్రజలు కు అందే ఎత్తులో విద్యుత్తు తీగులు తగిలి ఎంతో మంది మరణిస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు మీకోసం పనిచేస్తున్న నన్ను పెద్దిరెడ్డి మిదున్ రెడ్డిని అవే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరుచున్నానన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి నాయకుల ఆవుల అమరేంద్ర ఎస్విటి సోము ఎస్విటి కిషోర్ పట్టణ అధ్యక్షులు జయరాం కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థులు

బొజ్జల, వరప్రసాద్‌లను గెలిపించండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : టిడిపి-జనసేన-బిజేపి ఉమ్మడి పార్టీల అభ్యర్థులు బొజ్జల సుధీర్‌రెడ్డి, వెలగపల్లి వరప్రసాద్ రావులను గెలిపించాలని ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఓటర్లను అభ్యర్థించారు. సోమవా రం ఉదయం శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఎన్నికల ప్రచా రంలో భాగంగా రేణిగుంట మండలం, తూకివాకం గ్రామాల్లో బిజెపి జనసేన- టిడిపి-బిజేపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి .వి అమర్ నాథ్ పాల్గొని తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు కి కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అదే విధంగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ఓటర్లు ఓట్లు వెసి గెలిపించాలని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.డి బాలాజీ, రేణిగుంట మండల అధ్యక్షురాలు తేజోవతి, ప్రధాన కార్యదర్శి ముని, వేంకటేశ్వర్లు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్లు మోస్తూ, వాహనాలు నడుపుతున్న పిల్లలపై చర్యలు ఏవి!

విశాలాంధ్ర - వెంకటగిరి : . ప్రభుత్వం బాల కార్మికులను గుర్తించి వారు చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చట్టాలు చెబుతున్నా, నిత్య వృత్తిగా తిరిగే ప్రాంతాల్లో వాటర్ క్యాన్లు మోస్తూ, అంత పెద్ద బండ్లను ఎలాంటి అర్హత, వయసు లేకపోయినా రై రయ్ అంటూ... రోడ్లపై నేల బండ్లను నడిపిస్తున్నారు. గతంలో వయసు లేకుండా పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు కొంతమంది ఆటోలు తోలుతూ ప్రమాదాలు జరిగిన పరిస్థితులు కూడా లేకపో లేదు. జరిగిన తర్వాత ఎదుటివారికి జరగడానికి జరిగితే తప్ప కనిపిం చడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇచ్చలి విడిగా వాటర్ క్యాన్లు ఆటోలను, ప్యాసింజర్ ఆటోలను, నడుస్తున్న వయసు లేని, ఎలాంటి పత్రాలు లేని వాహనాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు, ప్రమాదాలు జరిగిన తర్వాత హడావుడి చేయడం కంటే ముందు జాగ్రత్త చర్యగా వాటర్ క్యాన్లు మోస్తున్న బాల కార్మికులను, మూడు చక్ర వాహనాల్లో, నారా చక్రాల వాహనాలు నడుపుతున్న పిల్లలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజల ఆవేదన.

నేను సుపరిచితుడునే ... సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండల ప్రజలకు నేను సుపరిచితుడునే గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేశాను నా సేవను గుర్తించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలో ఎన్టీఆర్ నగర్, తలారి వెట్టు, కల్లివెట్టు, వేణుగోపాలపురం, నెలవాయి, పంచాయితీలలో,పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కొరకు విజన్ కలిగిన నాయకుడు రావాలి సైకిల్ గెలవాలి,రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి కి అవకాశం ఇవ్వండి.చంద్రబాబుకు మద్దతు నిలబడాలి సత్యవేడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం పారిశ్రామిక అభివృద్ధి కొరకు, జనసేన, బిజేపీ, తెలుగుదేశం పార్టీల కూటమితోనే అభివృద్ధి సాధ్యమన్నారు.మండల నాయకుల ను సమన్వయతో ప్రతి ఒక్కరు వారి వారి బూతులలో పని చేయాలని కోరుతూ బాబు సూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ మరొక్కసారి సైకిల్ గుర్తు మీద మీ అమూల్యమైన ఓటును వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు, రాష్ట్ర మేదర కార్పొరేషన్ మాజీ చైర్మన్ సుందరయ్య, మాజీ జెడ్పిటిసి సునీత సుధాకర నాయుడు, భాస్కర్ యాదవ్, సత్యవేడు నియోజకవర్గం నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు, ఏడెం వెంకటాచలం, సీనియర్ నాయకుడు మునె య్య నాయుడు,మధు నాయుడు, శేషయ్య, దళిత నాయకుడు భూపయ్య, రామదాసు, మాజీ ఎంపీపీ భర్త బట్టా రమేష్ యాదవ్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వైసీపీని మరోసారి ఆశీర్వదించండి

- బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని మరోసారి ఆశీర్వదించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ప్రజా ఆశీర్వాద పాదయాత్ర'లో భాగంగా సోమవారం ఆయన శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురం హరిజనవాడ, అరుంధతివాడ, ఎగువ వీధి, మిట్టవీధి, కోటవీధి, దిగువవీధి, తొండమనాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాళహస్తిలో అన్నివేళలా అందుబాటులో ఉండే తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు బర్రి హేమభూషణ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, విజయ్ భాస్కర రెడ్డి, జయచంద్ర రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వెంకటరెడ్డి, భరత్, కోటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రజల సంక్షేమం కోసమే కూటమికి మద్దతు

విశాలాంధ్ర - వెంకటగిరి : ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరి పోటీని రద్దు చేసుకొని రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ. ప్రజల సంక్షేమం మనుగడాలంటే ...1.ఈ రాష్ట్రంలోనే పాలన చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అరాచక పాలన... 2.దళిత గిరిజన మానప్రాణాలకు రక్షణ కరువు... 3.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ 28 పథకాలు రద్దు... 4.పల్లె నుండి పట్నం దాకా సమిష్టి అభివృద్ధి కరువు ... వివిధ రకాల ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాన్ని గద్దె దింపాలంటే ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు ప్రతిపక్ష పార్టీలు ఏకమై ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి అనే నినాదంతో ఈరోజు ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య ఆధ్వర్యంలో వెంకటగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారి గెలుపుకు కలిసి మద్దతు ప్రకటించడం జరిగినది అంతేకాకుండా ఈ నియోజకవర్గంలోని వివిధ రకాల ప్రజా సమస్యలను వారి దృష్టికి వినతి పత్రం రూపంలో తీసుకొని పోవడం జరిగిందిఈ కార్యక్రమంలో .ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులురఫీ.గద్దల కృష్ణయ్య .కావూరు మునెయ్య. ప్రసాద్.మరియు టిడిపి నాయకులు వేముల మల్లికార్జున నాయుడు. ముద్దా మునస్వామి రెడ్డి. రంగినేని రాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మే 6న పలమనేరులో గంగచాటు

విశాలాంధ్ర - పలమనేరు :మే ఆరవ తేదీ సోమవారం రాత్రి పలమనేరులో శ్రీ తిరుపతి గంగమ్మ చాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.సోమవారం పలమనేరు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు చే సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మే 20వ తేదీ సోమవారం రాత్రి శ్రీ తిరుపతి గంగమ్మ శిరస్సు ఊరేగింపు. మే 21వ తేదీ మంగళవారం అమ్మవారి నిజరూప దర్శనం జాతర. మే 22వ తేదీ బుధవారం అమ్మవారి జలధి కార్యక్రమం జరుగనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎస్ బోస్,నరేష్, చెంగారెడ్డి,హేమంత్ కుమార్,ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మాతృస్య అనాథ వృద్ధాశ్రమానికి నిత్యవసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర - తిరుపతి : మాతృస్య అనాథ వృద్ధాశ్రమానికి రిటైర్డ్ టిటిడి డీఈవో ఓ. దేశాది రెండవ వర్ధంతిని పురస్కరించుకొని రూ. 15 వేలు విలువచేసే బియ్యం పప్పులు నిత్యవసర వస్తువులను ఆయన కుమారుడు ఓ వి ఎస్ ప్రసాద్ అందజేశారు. ఆశ్రమానికి 15 రోజులకు సరిపడే నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగిందని ఓ వి ఎస్ ప్రసాద్ తెలిపారు. ప్రతి ఏటా తండ్రి జయంతి వర్ధంతులను పురస్కరించుకొని అనాథలను ఆదుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓ వి ఎస్ ప్రసాద్ తో పాటు కుటుంబ సభ్యులు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

నిడిగల్లు అడవుల్లో కంటైనర్

విశాలాంధ్ర -బాలాయపల్లి : మండలంలోని నిడిగల్లు అడవుల్లో ఓ కంటైనర్ ను స్థానికులు గుర్తించి రెవెన్యూ, పోలీసులకు సమాచారం అందించార .తహసీల్దార్ పుల్లారావు ఎసై మహబూబ్ సుభానిలు సంఘటనా స్థలానికి వెళ్లి కంటైనర్ ను కు ఉన్న తాళాలను తొలగించి పరిశీలించారు.కం టైనర్ ఖాళీగా ఉండడంతో అడవిలో ఎందుకు దించారు అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తుండగా పలువురు కంటైనర్ లో మద్యం తీసుకొచ్చి ఇక్కడ నుండి తరలించి ఉంటారన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారావు, ఎస్ ఐ మహబూబ్ సుభాని,ఆర్ ఐ పూర్ణ చంద్ వి ఆర్ వో శ్రీనివాసులు రెడ్డి ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం తగదు

- ఎపిడిఓకు పిర్యాదు చేసిన శివాడి గోవిందయ్య

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు మండలంలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై అధికారుల నిర్లక్ష్యం తగదు అని బహుజన రైతు ఉపాధి కూలీల మహాసభ కన్వీనర్ శివాడి గోవిందయ్య ఎంపిడిఓ కు పిర్యాదు చేశారు.ఆయన మాట్లాడుతూ...జాతీయ ఉపాధి పథకము దేశములో ఉన్న పేదల కోసం ఏర్పాటు చేసిన పథకం భూమిలేని వ్యవసాయ కూలీలైన బీసీలు ఎస్సీలు, ఎస్టీలు ఈ వర్గాల వాళ్లకు 90 శాతం నిధులు ఖర్చు పెట్టాలని ఉపాధి హామీ చట్టం చెబుతున్నది అయితే ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఏపీవోలు ఇతర పెద్ద అధికారులు కూడా కూలీలకు పనులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కూలీలు సుమారు 20 కిలోమీటర్లు పట్టణ ప్రాంతాలకు వెళ్లి కూలి పని చేసుకుని జీవనం గడుపుతున్నారు దీనికి అంత మూల కారణం ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే జరుగుతున్నది బ్రాహ్మణ ప్రాంతాల్లో చాలా విశాలంగా కాలువలు చెరువులు కుంటలు రైతుల భూములు పుష్కలంగా ఉన్నాయి అయినా పనులు కల్పించలేక పోతున్నారు కావున అధికారులు దయవుంచి దీనిపైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి కూలీలకు పనులు కల్పించి వారికి న్యాయం చేయాలని బహుజన రైతుకూలీ మహాసభ తెలియజేస్తున్నది అధికారులు నిర్లక్ష్మహిస్తే ఆగస్టు 15వ తేదీన పలమనేరు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన రైతుకూలీ మహాసభ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరుగుతుంది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంవత్సరం మామిడిపండు పూర్తిగా పంట రాలేదు మామిడి రైతులు నష్టపోతున్నారు ప్రభుత్వము సర్వేలు చేయించి పంట నష్టపరిహారంగా ఎకరాకు 25000 ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

టిడిపిలో చేరిన ముస్లిం సోదరులు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం మగరాల గ్రామపంచాయతీ చెందిన ముస్లిం సోదరులు సోమవారం చంద్రగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన ముస్లీం సోదరులు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కాకపోతే రాష్ట్రాన్ని అమ్మేస్తారని అన్నారు. గ్రామపంచాయతీలో తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.గతంలో ఎప్పుడూ లేనంత మెజార్టీని మొగరాల బూతులో తీసుకువస్తామని తెలిపారు. మనస్పర్థలు వీడి అందరం కలిసి కట్టుగా ఉంటామని చెప్పారు. గ్రామ సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో పఠాన్, అన్వర్ భాష, ముస్తఫా, హౌనూరు భాష, అద్నాన్, సయ్యద్ కరీం, మస్తాన్, మహమ్మద్ దిల్, బషీర్, మునాఫ్, పిరం సాహెబ్, హుస్సేన్, సుభాన్, సెహాద్, హిబ్రం, చాంద్ బాషా, మహబూబ్ బాషా,దావూద్, హుస్సేన్, గౌనుర్ భాష, పీరా, కాజా తదితరులు ఉన్నారు.

భారీగా ఇండిపెండెంట్ అభ్యర్థులచే ఆరని నామినేషన్లు వేయించాడు : వైసిపి బలిజనేత

విశాలాంధ్ర -తిరుపతి: జనసేన తిరుపతి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులను భారీగా నామినేషన్ వేయించారని వైసిపి బలిజనేత నీలం బాలాజీ ఆరోపించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో సోమవారం మీడియా ముం దు వైకాపా నాయకులు విజయ్ కుమార్ తదితరులతో కలిసి బాలాజీ మాట్లాడుతూ .. వలస వ్యక్తి ఆరని శ్రీనివాసులు గెలుపే ధ్యేయంగా ఎంతకైనా తెగించాడని ఆరోపించారు. వైసిపి ఎమ్మెల్యే తిరుపతి అభ్యర్థి అభినయ రెడ్డి యువకుడని గతంలో ఆయన తిరుపతి లో మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అలాగే కరోనాకాలంలో భూమన కుటుంబం చేసిన సేవలు ఎన లేనివని కొనియాడారు. వయోవృద్ధుడు ఆరని పనిచేసే వయసు దాటాడని ... ఆరని ని ఆశ్రమానికి పంపించాలని ఓటర్లకు సూచనలిచ్చారు. తిరుపతి మరింత అభివృద్ధి చెందాలంటే భూమన వారసుడు అభినయ రెడ్డి తోనే సాధ్యమన్నారు.

ఫ్యాను గుర్తుకి ఓట్లు వేసి కృపా లక్ష్మిని గెలిపించండి

- ఎంపీపీ లతా బాలాజీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని ఏం ఏం విలాసం, కమ్మ కండిగ ఎన్నార్ కండిగ గ్రామాలలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి కుమార్తె ప్రతిభా గాంధీ, ఎంపీపీ లతా బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి నియో జకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. మే నెలలో 13వ తేదీ జరిగే ఎన్నికలలో ఫ్యాను గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఓటర్లతో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కృపాలక్ష్మిని ఎంపీగా రెడ్డెప్పను ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదలకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, ధన శేఖర్ వర్మ, పవన్, దేశమ్మ, ఇవి చందు రాజు, మురళి, ఆనంద్, శివ, రాజా, తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు మధురెడ్డి ఆధ్వర్యంలో కూటమికి

క్యూగట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

విశాలాంధ్ర - నాయుడుపేట : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి నివాసంలో పెల్లకూరు, నాయుడుపేట మండలాలకు చెందిన 150 మంది వైకాపా కార్యకర్తలు పార్టీని వీడి, తెలుగుదేశం పార్టీ కూటమి తీర్థం పుచ్చుకున్నారు. తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం,కూటమి సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ పార్టీలో చేరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని నెలవల సుబ్రహ్మణ్యం తెలియజేశారు. నాయుడుపేట పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేసులో పోటీపడిన దువ్వూరు మధురెడ్డి పదవి దక్కకపోవ డంతో, భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. అప్పట్లో తనకు పదవి రాకుండా అడ్డుపడిన పెల్లకూరు మండలానికి చెందిన ఓ సీనియర్ నాయకుడును టార్గెట్ చేస్తూ, పెళ్లకూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి ఆధిక్యత చేకూరే విధంగా మధురెడ్డి తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇకనుంచి రోజు వందలాది మంది వైకాపా కార్యకర్తలను కూటమిలో చేర్చి, కూటమి అభ్యర్థుల విజ యానికి పాటుపడతానని ఆయన ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్ర ˇమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్,కామిరెడ్డి అశోక్ రెడ్డి, నాయుడుపేట పట్టణం మున్సిపల వైస్ చైర్మన్ రఫీ, నాయుడుపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అతికాయల సుబ్రమణ్యం,తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ టిడిపి దార్ల రాజేంద్ర,న్యాయవాది తెలుగు యువత హంస పృథ్వీచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిమూలం గెలుపు కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు అసెంబ్లీ స్థానానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోనేటి ఆదిమూలం గెలుపు కోసం పార్టీ శ్రేణులు అందరూ సమాయత్తం కావాలని సత్యవేడు టిడిపి మండల నాయకుడు మురళి(కోళ్ల చిన్న) పిలుపునిచ్చారు. టిడిపి,జనసేన పార్టీ శ్రేణులు పలువురు సత్యవేడులో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి మండల నాయకుడు మురళి మాట్లాడుతూ జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలమును,బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణుల భుజస్కంగాలపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.అయితే ఈసారి ఎన్నికలను ఆశామాషగా తీసుకోవద్దు అన్నారు.జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోనేటి ఆదిమూలం పేరును ప్రకటించడంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్నారన్నారు. అందువల్ల పార్టీ శ్రేణులు ఎవరు కూడా ప్రలోభాలకు గురి కాకుండా రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి అధికారంలోకి రావడానికి అందరూ ఏకతాటిపై నడవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టిడిపి జనసేన నాయకులు ఎన్ఆర్ అగ్రహారం సర్పంచ్ బాలాజీ, కుమార్,రాజేష్, మురళి,జయంతి బాబు,మనీ ,సత్యరాయల్, గణేష్,అరుల్ పలువురు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : దామలచెరువు గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులను చూసి తనకు ఓటేయాలని చంద్రగిరి నియోజకవర్గ వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు తెలిపారు. సోమవారం దామలచెరువు గ్రామపంచాయతీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బందార్లపల్లి నుంచి దామల చెరువు వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత ఉప్పొంగిన ఉత్సాహంతో పాల్గొన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా బైక్ నడిపి యువతలో మరింత ఉత్సాహాన్ని నింపారు. . రోడ్డు పొడవునా మహిళలు హారతులు పట్టారు. పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. బాణసంచా పేలుళ్లతో పార్టీ శ్రేణులు మోత మోగించారు. దారి పొడువునా ప్రజల ను మోహిత్ ఆప్యాయంగా పలకరించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి చేపట్టిన ఎన్నికల ప్రచారం అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల మేనిఫెస్టో హామీలను తమ ప్రభుత్వం నూటికి 99 శాతం అమలు చేసిందన్నారు. జగనన్న ప్రతినిధిగా, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా, మీ బిడ్డ మీ వద్దకు వచ్చాడని, . మీ చల్లటి దీవెనలు, ఆశీస్సులు కోరుతున్నానన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా సంక్షేమ పథకాలు నిరుపేదల ఖాతాల్లో జమ చేసేందుకు సీఎం జగన్ ఏకంగా 130 సార్లు బటన్ నొక్కారని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలే.. నా కుటుంబం అని భావించే కుటుంబం తమదని, కష్టాలు వచ్చినా.. ఆపదలు ఎదురైనా అండగా ఉంటానన్నారు. అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని, సీఎం జగనన్నను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. మీరు ఈ ఎన్నికల్లో వేసే ఓటు మన ఉన్నతమైన భవితకు దోహదం చేస్తుందని పిలుపునిచ్చారు పాకాల మండలంలో మేజర్ పంచాయతీ అయిన దామల చెరువులో రూ.17.68 కోట్ల నిధులతో 173 అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. సీసీ రోడ్లు, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, సమావేశ మందిరం, పాలసీతలకరణ కేంద్రం, గ్రామ వేదికలు, యోగా ధ్యాన మందిరం, డిజిటల్ లైబ్రరీ, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, మురుగునీరు కాలువలు, స్మశాన వాటిక, వసతులు కల్పన వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించేందుకు మరలా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు.

గ్రామాల్లో ప్రత్యేక బలగాలతో పోలీస్ కవాత్

విశాలాంధ్ర - దొరవారిసత్రం: సార్వత్ ఎన్నికల సందర్భంగా నాయుడుపేట రూరల్ సీఐ జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో సోమవారం పోలీస్ కవాత్ ఏర్పాటు చేశారు. దొరవారి సత్రం మండల పరిధిలోని మావిళ్ళపాడు, సింగనాలతూరు, నేలపట్టు, మైలాంగం పోలిరెడ్డి పాలెం గ్రామాల్లో ప్రత్యేక బలగాలతో మార్చ్ ఏర్పాటు చేశారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందుస్తూ గ్రామాల అవగాహన తెలిపారు. వీరితోపాటుదొరవారిసత్రంఎస్సైతిరుమలరావు,వారిసిబ్బంది ఉన్నారు.

121-సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఉపసంహరించుకున్న 5 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: 1. శ్రీ కిలివేటి పెంచలయ్య ఇండిపెండెంట్ అభ్యర్థి 2. గాడి తిలక్ బాబు ఇండిపెండెంట్ అభ్యర్థి 3. శ్రీ కండ్రిగ ప్రసాద్ 4. శ్రీ కన్నంబాకం హరి కృష్ణ ఇండియన్ నేషనల్ఇండిపెండెంట్ అభ్యర్థికాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 5. శ్రీ నెలవల జగదీష్ ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీలో ఉన్న అభ్యర్థులు1. శ్రీ కిలివేటి సంజీవయ్య యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 2. శ్రీ చందనముడి శివ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 3. శ్రీ తొప్పాని రమణయ్య బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి 4. శ్రీమతి నెలవల విజయశ్రీ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి 5. శ్రీ కందాటి రజినీకాంత్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 6. శ్రీ బిగువు శ్రీనివాసులు సమాజ్ వాది పార్టీ అభ్యర్థి ఇండిపెండెంట్ అభ్యర్థులు7. నిడిగుంట అరుణ 8. శ్రీ బురకాల లీలా మోహన్ 9. శ్రీ టి. ఎస్. రాఘవులు పోటీలో ఉన్న పద్నాలుగు (14) మంది అభ్యర్థులకు గాను అయిదుగురు (05) అభ్యర్థులు ఉపసంహరించుకోగా మిగిలిన తొమ్మిది (09) మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని పై విషయములను వీడియోగ్రఫీ చిత్రీకరించి పారదర్శకముగా రిటర్నింగ్ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి, సూళ్లూరుపేట వారు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

టిడిపి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు మండలం ఆత్మకూరు, ఎల్లాపల్లి, కడపగుంట పంచాయతీ లో మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ ఇంటింటికి వెళ్లి తనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు సూపర్ సిక్స్ పాంప్లెట్లను పంచారు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి ధ్యేయం అని అన్నారు. డాక్టర్ థామస్ కు భారీ ఎత్తున యువకులు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కృష్ణమ నాయుడు , శ్రీధర్ యాదవ్, దేవ సుందరం, జ్యోతి యాదవ్ , మోహన్ నాయుడు, ప్రకాష్ ,చిన్న, రాజా, చిదంబరం, షణ్ముగం, ఆర్ముగం, స్టాండ్లీ, గజేంద్ర నాయుడు, పాల్గొన్నారు.

దళిత ద్రోహి వైకాపాకు ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి

విశాలాంధ్ర - పాకాల : దళితులకు తీరని ద్రోహం చేసి అరాచక పాలన కొనసాగిస్తున్న వైకాపాకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని చంద్రగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాటూరు మోహన్ తెలిపారు. సోమవారం పాకాల మండలం పెద్దరామపురం గ్రామపంచాయతీలోని దళితవాడలలో మోహన్ ఆధ్వర్యంలో దళితుడా మేలుకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారం చేపట్టిన తర్వాత దళిత పథకాలనన్నింటిని రద్దు చేసిందని, 85 వేల కోట్ల ఎస్సి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందన్నారు. బ్యాక్ లాగ్ పోస్టుల నియామకాలు శూన్యమన్నారు. అంతేకాకుండా 6500 మంది దళితులపై దాడులు చేసి అనేక మందిని పొట్టన పెట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా పాలనలో అనేకమంది దళితులు అసువులు బాసారన్నారు. ఇటువంటి రాక్షస పాలనను అంత మొందించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దళితుల పంతం వైసీపీ అంతం అనే నినాదంతో దళిత సోదరులందరూ ముందుకు సాగాలన్నారు. ఎన్నికలలో టిడిపికి ఓట్లు వేసి వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి తగిన గుణపాఠం నేర్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోహన్ ,ఉమాపతి ,బాలాజీ ,చలపతి ,మధు ,వాసు ,గురు, చరణ్ ,రమేష్, శ్రీహరి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం : కురుగొండ్ల రామకృష్ణ

విశాలాంధ్ర -బాలాయపల్లి : అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, వెంకటగిరి టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని సిద్ధాగుంట, తాళ్లపల్లి, నిడిగల్లు, గాజులపల్లి, కాలగంద, పిగిలాం, పిగిలాం కొత్తపాళెం, జార్లపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆయనకు ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు మేళతాలాలు, కరతాలధ్వనులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం, బిడ్డల భవిష్యత్తు బాగుపడాలంటే రాష్ట్రానికి టీడీపీ అదినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే 4వేలు పింఛను మీ ఇంటికే చేరుతుందన్నారు. అంతేకాకుండా మహిలలకు బస్సులలో ఉచితప్రయాణం, ఏడాదికి మూడు సిలీండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. వైసీపీ ని గద్దె దించేందుకు బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి ఏర్పడడం జరిగిందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలన్న, గ్రామాల్లో అభివృద్ధి చెందాలన్నా టీడీపీ పరిపానలో ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకుని వచ్చేనెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కి సైకిల్ గుర్తు పై ఒక ఓటు, ఎంపి అభ్యర్థి కి కమలం గుర్తు పై ఒక ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు. నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఎస్ఎస్ఆర్ నాయుడు, జనసేన కన్వీనర్ గూడూరు వెంకటేశ్వర్లు. ఎయంసి మాజీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్ రావు, రాయి సత్యంనాయుడు , మండల ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి,దాసరి రాజగోపాల్నాయుడు, దాసరి ప్రభాకరనాయుడు, వెంకటక్రిష్ణారెడ్డి,తెలుగు యువత అధ్యక్షులు దాసరి కోటేశ్వరావు, కలగంద సర్పంచ్ వయ్యావూరు కమకేశ్వరి. పెంచలయ్య, ఎంపిటీసీ రామయ్య, శేషమనాయుడు, వెంకటేశ్వర్లు, మాదవనాయుడు. గౌడ సంఘం నియోజకవర్గం టీడీపీ అధ్యక్షులు తాళ్ల వెంకటేష్ గౌడ్, సిసి నాయుడు కొర్రపాటి రామచంద్ర నాయుడు, ఎంపీటీసీ లు బట్టేపాటి మురళీమోహన్ రెడ్డి వేళ్ల సురేంద్ర రెడ్డి, చంద్రమౌళి పాకపూడి సర్పంచ్ మల్లెమాల గోపి కృష్ణా రెడ్డి, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, అమ్మినేని మహేష్ నాయుడు, మన్నరపు వెంకటరత్నం, బట్టేపాటి కళ్యాణ్ రెడ్డి, నల్లబోతుల మురళి,వై చెంచుకృష్ణయ్య,హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

పురవీధుల్లో ఊరేగిన స్వామివారు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని వెలసి వల్ల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వసంతో ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామి వారిని వేకువజామున మేల్కొల్పి అభిషేక కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం స నాపన తిరుమంజనం టిటిడి అర్చకులచే ఘనంగా నిర్వహించారు. సాయంత్రము స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు ఇంటింటా స్వామివారికి కర్పూర హారతులు పట్టారు . ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అధికారి సురేష్ కుమార్, టిటిడి అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో బాబుని మళ్లీ సియంగా రప్పిద్దాం

- జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలం సోమవారం ఉదయం వినాయక గుడి నందు తిరువట్యం, దళితవాడ నుండి మాజీ సర్పంచ్ రజిని ద్వారా 50 మంది వైసీపీ నుండి టిడిపికి చేరారు పాలమంగళం దక్షిణం నుంచి టిడిపిలో 20 భారీగా చేరికలు సత్యవేడు నియోజకవర్గం నారాయణ వనం మండలం తిరువత్యం పాలమంగళం దక్షిణం కండ్రిగ నుంచి భారీ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ ఆయన ఆధ్వర్యంలో సోమవారం ఉదయం చేరారు ఈ సందర్భంగా పార్టీల చేరిన నాయకులు కార్యకర్తలకి తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి దుశ్వాలు పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా జరిగినటువంటి బాబుని మళ్లీ సీఎం గా రప్పిద్దాం కార్యక్రమంలో భాగంగా కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి నారా చంద్రబాబునాయుడుని ఈ రాష్ట్రం ముఖ్యమంత్రిగా చేద్దా మని అలాగే సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోనేటి ఆదిమూలంని భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పని చేద్దామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎన్ భాస్కరన్ గిరిబాబు డిసిసిబి డైరెక్టర్ ఊరప్ప మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ షణ్ముగం మాజీ సర్పంచ్ పద్మనాభం మాజీ సర్పంచ్ రజిని శేఖర్ పంచాయతీ ముని బాబు దొరవీల్ రెడ్డి వేల్ రెడ్డి మాణిక్య రెడ్డి లోకయ్య శంకరయ్య నాగయ్య సొరకాయలు డీల్లిబాబు గోవింద గోపి చంద్ర కోదండపాణి రమేష్ రాజేష్ సుబ్రహ్మణ్యం, మునస్వామి తదితరులు పాల్గొన్నారు

గాండ్ల కులస్తుల సాధికారిత చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గాండ్ల కులస్తుల సాధికారిత చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎంపీపీ గాండ్ల మురుగన్ తెలిపారు. ఏర్పేడు మండలంలో గాండ్ల కులస్తుల ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు గాండ్ల వీధి,కొత్త వీరాపురం, మర్రి మంద, పాపా నాయుడుపేట గాండ్ల వీధి నందు ప్రచారంను సోమవారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఏర్పేడు మండలం మాజీ ఎంపీపీ మురుగన్ మాట్లాడుతూ చంద్రబాబుతోనే గాండ్ల కులస్తుల సాధికారత సాధ్యమని, అదేవిధంగా చంద్రబాబు అందించిన సూపర్ సిక్స్ పథకాలను, ఇటీవల చంద్రబాబు నాయుడు ప్రకటించిన బిసి డిక్లరేషన్ కరపత్రాలను ఇంటింటికి పంచుతూ గాండ్ల కులస్తులను ఐక్యత పరుస్తూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు జగన్నాథం, గాండ్ల తెలికుల బిసి సాధికారత సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు,గాండ్ల తెలికుల బిసి సాధికార సమితి పార్లమెంట్ సభ్యులు గాండ్ల భాస్కర్, గాండ్ల ప్రసాద్, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ గాండ్ల గిరిధర్, గాండ్ల సిద్దులయ్య, గాండ్ల నిరంజన్, గాండ్ల కుమార్, గాండ్ల మురళి, గాండ్ల గిరి, గాండ్ల చలపతి, గాండ్ల కుమార్, గాండ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎస్ఎస్సి బోర్డు డైరెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ ఎస్ఎస్ సి బోర్డ్ డైరెక్టర్ దేవానంద రెడ్డి సోమవారం శ్రీ జ్ఞాన ప్రసున్నాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసిన ఆయనకు అధికారులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గురుదక్షిణామూర్తి సన్నిధానంలో వేద పండితులు ఆయనకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు, ఆశీర్వచనం అందించారు. ఆయన వెంట ఎంఇఓ బాలయ్య, సీఆర్ ఎంటీ ముని మోహన్, సిబ్బంది ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

తమిళనాడు రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - దొరవారి సత్రం: దొరవారి సత్రం మండల పరిధిలోని పోలిరెడ్డి పాలెం గ్రామ సమీపంలోని పంట పొలాల్లో నిలువ చేసి ఉన్న తమిళనాడు రేషన్ బియ్యాన్ని సోమవారం తిరుపతి విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా 293 బస్తాలలో నిలువ చేసిన14400 కేజీలు సుమారు432000 రూపాయిలు తమిళనాడు బియ్యాని పట్టుకుని సీజ్ చేశారు. పంట పొలాల్లో నిల్వచేసిన ఓనర్ భాస్కర్ రెడ్డి పై కేసు నమోదు చేసి దొరవారి సత్రం ఎస్సై తిరుమలరావుకు అందజేశారు. సీజ్ చేసిన బియ్యాన్ని సూళ్లూరుపేట యం.ఎల్.యస్ పాయింట్ కు అప్పగించినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఓబయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ దాడుల్లో సీఐ వెంకట్ రవి , ఎస్సై రామకృష్ణ నాయక్ ఉన్నారు.

ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

జనసేన ఇంఛార్జి వినుత కోటా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ రావులను గెలిపించాలని కోరుతూ జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోటా ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం ఆమె శ్రీకాళహస్తి పట్టణం, ముత్యాలమ్మ గుడి వీధి, జెట్టి పాలెం, నెహ్రూ స్ట్రీట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి టీడీపీ కి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి బీజేపీ కి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఉమ్మడి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, జనసేన-టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

20వ వార్డులో వాలంటీర్ల ప్రచారం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 20వ వార్డు పరిధిలో మాజీ కౌన్సిలర్ దండు మహేష్ రెడ్డి సహకారంతో ఆ వార్డు ఇన్చార్జి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాజీనామా చేసిన వాలంటీర్లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గడపగడపకూ తిరుగుతూ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్రామంలో దౌర్జన్య కాండ

10 బీసీవై పార్టీ వాహనాలు ధ్వంసం చేసిన వైసీపీ శ్రేణులు

ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన రామచంద్ర యాదవ్ పై స్టేషన్ ఎదుట దాడికి ప్రయత్నం

స్టేషన్ ఎదుట బీసీవై పార్టీ ప్రచార రథానికి నిప్పు పెట్టిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పుంగనూరు: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ సదుం మండలంలోని ఎర్రతి వారి పల్లి గ్రామంలో బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ తన నాయకులు కార్యకర్తలతో కలిసి సోమవారం రోజున ప్రచారం నిర్వహిస్తుండగా రాష్ట్ర మంత్రిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత గ్రామం కావడంతో మంత్రి అనుచరులు తమ గ్రామంలో బీసీవై పార్టీ నాయకులు ప్రచారం చేయడానికి లేదని మీరు ఎవరో వచ్చి మా గ్రామంలో ప్రచారం చేస్తే మీ అంతు చూస్తామని వారిని బెదిరిస్తూ రాళ్లతో బీసీ పార్టీకి చెందిన దాదాపు 15 వాహనాలు ధ్వంసం చేయడం జరిగింది. సాక్షాత్తు పుంగనూరు బీసీవై పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ప్రయాణిస్తున్న వాహనాన్ని కూడా ధ్వంసం చేయడం జరిగింది. ఆయన వైప్లస్ క్యాటగిరి భద్రత ఉన్నప్పటికీ ఇటువంటి దౌష్టికానికి మంత్రి అనుచరులు పాల్పడడం జరిగింది. ఈ జరిగిన సంఘటనపై సదుం పోలీస్ స్టేషన్ నందు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన రామచంద్ర యాదవ్ పై దౌర్జన్యకాండ కు వైసిపి శ్రేణులు దిగడం జరిగింది. పోలీసులు ఆయనను లోపల గదిలో బంధించి పోలీసుల వలయం ఏర్పాటు చేస్తే పోలీస్ స్టేషన్ ఎదుట రామచంద్ర యాదవ్ వచ్చిన వాహనానికి నిప్పు పెట్టడం జరిగింది. అదేవిధంగా సగం నుండి వీలేరుకు వెళ్లిన బీసీవై పార్టీ ప్రచార రెండు రథాలను అక్కడ వైసిపి శ్రేణులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టడం జరిగింది ఒక్కసారిగా ఇటువంటి సంఘటన జరగడంతో సామాన్యులు గురి కావడం జరిగింది. పోలీసులు మాత్రం చోద్యం చూశారు. ఫిర్యాదు వచ్చిన బీసీ పార్టీ నాయకుల్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీ తరపున అయినా పోటీ చేసే హక్కు ఉన్నప్పటికీ ప్రచారం చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ ఇలాంటి దౌర్జన్యకాండ కు వైసిపి శ్రేణులు మంత్రి అనుచరులు దిగడం ప్రజాస్వామ్యం కూని అవ్వడం అని సామాన్యు వాపోయారు ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు భద్రత ఏర్పాట్లు చేయాల్సి ఉన్నప్పటికీ చేయకపోవడం వలన ఇలాంటి సంఘటన జరిగిందని ఇది దురదృష్టకరమని ప్రతిపక్షాలు పేర్కొనడం జరిగింది.

సిల్వర్ జూబ్లీ లోగా

డీమ్డ్ యూనివర్శిటీగా ఆదిశంకర కాలేజి

విశాలాంధ్ర - గూడూరు : ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి 24 ఏళ్లయ్యాయని, 25వ సంవత్సరంలో కళాశాలను డీమ్డ్ యూనివర్శిటీగా తీర్చిదిద్దుతామని ఆదిశంకర గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్ ఛైర్మన్ వంకీ పెంచలయ్య ప్రకటించారు. సోమవారం గూడూరు పట్టణ జాతీయ రహదారిపై ఉన్న ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల 23 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అకడమిక్స్ విభాగంలో వంకీ శంకరమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, క్రీడలు, సాంస్కృతిక విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. 25వ సంవత్సరంలోగా కళాశాలను డీమ్డ్ యూనివర్శిటీగా మార్చేందుకు కృషి చేస్తానని విద్యార్థుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఏ. మోహన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా ఆసక్తి కరపరచి, ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచినందుకు అభినందనలు తెలిపారు. రాబోయే ఏడాదిలో కళాశాల స్థాపించి 25వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఆ వేడుకలకు దేశ విదేశాలలో అన్నీ రంగాలలో స్థిరపడిన కళాశాల పూర్వ విద్యార్థులను ఆహ్వానిస్తామన్నారు. అనంతరం అకడమిక్ టాపర్లకు ఆయన మాతృమూర్తి వంకి శంకరమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరపున మెడల్స్ బహుకరించి విద్యార్థులను ప్రోత్సహించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జీ. రవిచంద్ర జేఎన్టీయూ పరిధిలో ఉత్తమ పిడిగా రివార్డు పొందినందుకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ. మోహన్, ఏఓ జే. రామయ్య, డీన్లు, శాఖాధిపతులు, అధ్యాప కులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో వైకాపా ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర - వి.కోట : మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాల పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు సోమవారం వి. కోట మేజర్ పంచాయతీ పరిధిలోని గోవింద నగర్ వి కొత్తూరు ప్రాంతాల్లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారం చేపట్టారు. ఆయన వెంట ఎంపీటీసీ చలపతి వార్డు మెంబర్లు శ్రీనివాసులు, చలపతి కృష్ణమూర్తి, జడ్పీ ఛైర్మన్ తనయుడు నరేంద్ర శ్రీనివాసులు, అమర్నాథ్ శ్రీనివాసులు, పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కేంద్రంలోని ఈశ్వర్ నగర్, వేణుగోపాల స్వామి వీధి తదితర ప్రాంతాల్లో స్థానిక సర్పంచ్ లక్ష్మమ్మ, రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజులు ఇంటింట తిరిగి వైకాపా కు ఓటు అడుగుతున్నారు. అలాగే కృష్ణాపురం పంచాయతీలోని మద్దిరాల, యడగొరికి, కృష్ణా పురం, కుమ్మరమడుగు, శీకర్లపల్లి, పచ్చార్ల మాకులపల్లి గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ భార్య పావని గౌడ, ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్, స్థానిక సర్పంచ్ రమేష్ లతో కలసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు.

ఇంటివద్దకే పింఛన్లు : ఎంపీడీవో

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :సామాజిక పింఛన్ల కోసం లబ్ధిదారులు ఎక్కడికీ వెళ్ళనవసరం లేదని తిరుపతి రూరల్ మండల ఎంపీడీవో రమేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1న పింఛన్ల పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. బ్యాంకు ఖాతా లేని వారికి, దివ్యాంగులకు,తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు మంచానికి పరిమితమైన వారి ఇంటి వద్దకే పెన్షన్ నగదు రూపంలో అందించడం జరుగుతుందన్నారు.మిగిలిన వారికి వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ఆయన చెప్పారు. సచివాలయ ఉద్యోగాల ద్వారా మే5 వరకు పెన్షన్లు పంపిణీ పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

బొజ్జల గెలవాలి... శ్రీకాళహస్తి వెలగాలి...

తొట్టంబేడులో జోరుగా టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - తొట్టంబేడు : శ్రీకాళహస్తి నియోజక వర్గంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిస్తేనే శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళుతుందని తొట్టంబేడులో టిడిపి నాయకులు ఉమ్మడి నాయకులతో కలిసి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండలం, పెన్నాలపాడు, పూడి, శేషమనాయుడు కండ్రిగ, ఇలగనూరు, గుర్రప్ప నాయుడు కండ్రిగ, కొన్నలి, కనపర్తి గ్రామాలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్‌లు డిబిటి ద్వారా

లబ్దిదారుల అకౌంట్‌కు జమ చేస్తాం



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సామాజిక పింఛన్‌లు డిబిటి ద్వారా లబ్దిదారుల అకౌంట్‌కు జమ చేయనున్నట్లు శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు జరిగిన జిల్లా కలెక్టర్ తిరుపతి వారి వీడియో కాన్ఫరెన్స్ నందు ఎన్నికల కమిషన్, పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ వారు మే నెల ఒకటో తేదీ పింఛన్ పంపిణీ విధానంలో కొన్ని మార్పులు చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చినట్లు చెప్పారు. దీనికి సంబందించి సూచనలను తెలియజేశారు. పెన్షన్ దారులకు పింఛను నగదును డిబిటి ద్వారా నేరుగా వారి బ్యాంకు అకౌంట్‌కు జమ చేయుట జరుగుతుందని, మిగిలిన వారికి సచివాలయ సిబ్బంది ద్వారా డోర్‌టు డోర్ పద్దతిలో వారి ఇంటికి వెళ్లి నగదును ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ సమాచారాన్ని ముందస్తుగా సచివాలయ సిబ్బంది ద్వారా సంబంధిత పెన్షన్ దారులకు తెలియజేయడం జరిగిందని శ్రీకాళహస్తి పురపాలక సంఘ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు.

శ్రీకాళహస్తి బరిలో 15మంది

- 8మంది నామినేషన్లు ఉపసంహరణ
- అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం శ్రీకాళహస్తి శాసనసభ బరిలో 15మంది అభ్యర్థులు మిగిలారు. ఈ నెల 26వ తేదీన ఎన్నికల అధికారులు 23మంది నామినేషన్లు ఆమోదించగా... అందులో 8మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఇక గుర్తింపు పొందిన పార్టీల నుంచి నలుగురు బరిలో ఉండగా... రిజిస్టర్డ్ పార్టీల నుంచి ఆరు మంది బరిలో ఉన్నారు. మిగిలిన ఐదు మంది స్వతంత్ర అభ్యర్థులు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగియడంతో బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులు కూడా కేటాయించారు. శ్రీకాళహస్తి బరిలో ఉన్న అభ్యర్థులు... పార్టీ... గుర్తులు వరుసగా పరిశీలిస్తే... కుంట్రపాకు సురేంద్రబాబు (బీఎస్పీ... ఏనుగు), పోతుగుంట రాజేష్ నాయుడు (కాంగ్రెస్... హస్తం), బియ్యపు మధుసూదన్ రెడ్డి (వైసీపీ... ఫ్యాన్:), బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి (టీడీపీ... సైకిల్), కుప్పన్న గారి దీనాద్ బాబు (భారత చైతన్య యువజన పార్టీ...చెరకు రైతు), గానుగపెంట రమేష్ (నేషనలిస్ట్ జనశక్తి పార్టీ...డ్రిల్ మిషన్), డి.గోవిందస్వామి (సమాజ్ వాది పార్టీ... సైకిల్ పంపు), రొమ్మాల నిరంజన్ రెడ్డి (జైభారత్ నేషనల్ పార్టీ... బ్యాటరీ టార్చ్), అత్తిరాల పావని (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా... టెలివిజన్), పులి పుష్పలత (వీసీకే పార్టీ... వాటర్ ట్యాంక్), చుక్కల ఎల్లయ్య (స్వతంత్ర... బకెట్), కె.చిరంజీవి (స్వతంత్ర... ఎలక్ట్రికల్ పోల్), పెద్దేసిగారి శ్రీనివాసులురెడ్డి (స్వతంత్ర... బ్యాట్), పేరం నాగరాజునాయుడు (స్వతంత్ర... గ్యాస్ సిలిండరు), తీగల భాస్కర్ (స్వతంత్ర... గ్లాస్ టంబ్లర్) ఉన్నారు. ఇక నామినేషన్లు ఉపసంహరించుకున్న వారి వివరాలు పరిశీలిస్తే... పామూరు శ్రీనివాసులు (జై హిందుస్థాన్ పార్టీ), ఎస్. మునిదొర (నీతి నిజాయితీ పార్టీ), ఎన్. వినీత (జాతీయ జనసేన పార్టీ), చెందిలి సురేష్ బాబు (స్వతంత్ర), మన్నసముద్రం నాగరాజు (స్వతంత్ర), వి.రమేష్ (స్వతంత్ర), ఎస్.సుబ్రహ్మణ్యం (స్వతంత్ర), సి.సురేష్ (స్వతంత్ర) ఉన్నారు. శ్రీకాళహస్తి బరిలో మొత్తం 15మంది అభ్యర్థులు మిగిలినా... ప్రధాన పోటీ బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి (టీడీపీ), బియ్యపు మధుసూదనరెడ్డి (వైసీపీ) మధ్యనే ఉండనుంది.

ఇంటివద్దకే ఫించన్ : కమిషనర్ గంగా ప్రసాద్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్ళూరుపేట పురపాలక సంఘము పరిధిలో మే నెల 1వ తారీఖున ఫించను బట్వాడా చేయడానికి ప్రభుత్వము వారు కొన్ని సూచనలు జారీ చేయడం జరిగినదని, ఇందులో భాగంగా వృద్ధాప్యం వలన మంచానికే పరిమితమైన, దివ్యాంగులు, డయాలసిస్, తలసేమియా ఫించనుదారులు మొత్తము 890 మందికి సచివాలయ సిబ్బంది ద్వారా మే నెల 1వ తారీఖున ఇంటి వద్దకే ఫించను ఇవ్వడం జరుగుతుందని, అలాగే మిగిలిన 2763 మంది ఫించనుదారులకు వారి యొక్క ఆధార్ నెంబర్ కు అనుసంధానం అయిన ఖాతాకు జమ చేయడం జరుగుతుందని సూళ్ళూరుపేట పురపాలక సంఘ కమిషనర్ గంగా ప్రసాద్ తెలియజేసారు. కావున పై విషయాన్ని గమనించి ఫించనుదా రులు అందరూ సచివాలయం వద్దకు ఎవ్వరూ వెళ్ళరాదని, ఒకవేళ ఫించనుదారు బ్యాంకు ఖాతాకు ఫించను నగదు జమకాని ఎడల సంబంధిత సచివాలయ సిబ్బంది 2, 3 తేదీలలో మీ ఇంటి వద్దకే వచ్చి ఫించను నగదు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది.

పూతలపట్టు అసెంబ్లీ బరిలో 12 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర -చిత్తూరు: పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం ముగియడంతో మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీలోనిలిచారు.సునీల్ కుమార్ -వైసీపీ..మురళి మోహన్ టీడీపీ,.పురుషోత్తం -సమాజ్వాదీ పార్టీ..నాగేశ్వర-బిఎస్ పి.ఎమ్ఎస్ బాబు-కాంగ్రెస్,రాజా -స్వతంత్ర అభ్యర్థి. కట్టమంచి విశ్వనాథ్ సాయి మోహన్ -అఖిలభారత జనసంఘ్,విజయ్ భాస్కర్, ప్రవీణ్ కుమార్ - ఇండిపెండెంట్లు. సంతోష్ - విడుదలై చిరుతంగల్ ఖచ్చి,నవీన్ కుమార్- ఆల్ ఇండియా మహిళ ఎంపవరమెంట్ పార్టీ. హరి ప్రసాద్ - భారత్ చైతన్య యువజన పార్టీ లకు చెందిన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు .

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- చిత్తూరు కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్

విశాలాంధ్ర- చిత్తూరు : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చిత్తూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టిక్కి రాయల్ తెలిపారు. సోమవారం చిత్తూరు నగరంలోని గంగనపల్లి జానకారపల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిక్కీ రాయల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి జరుగుతుందని ఆర్థికంగా పురోభివృద్ధి సాధ్యమవుతుందని, పేద బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే మొదటి సంతకంగా 10 సంవత్సరాల గ్యారెంటీతో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వబడు తుందని తద్వారా పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు పెరుగుతా యన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కాబట్టి ప్రజలందరూ విజ్ఞులై నిజాయితీతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఐజాక్ బాబు, ధనలక్ష్మి ,సుబ్బయ్య చందన, తోపాటు పలువురు కాంగ్రెస్ సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకుల కృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో స్నాత కోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని గోకుల కృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ 2021 బ్యాచ్ పట్టభద్రులకు పట్టాలను పంపిణీ స్నాత కోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా స్మార్ట్ ఫుడ్స్ శ్రీ సిటీ అసోసియేట్ డైరెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని 2021 బ్యాచ్ 40 మంది విద్యార్థులు విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. విద్యార్థులకు వారి భవిష్యత్తుకు సంబంధించి అనేక సూచనలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం పి. శ్రీనివాస్ బాబా సెక్రటరీ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మీ సేవలో జాతికి ఎంతో అవసరమని అనేక సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సురేష, ఎంబీఏ విభాగ దిపతి చంద్రశేఖర్ బాబు, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టరు బి. పవన్ కుమార్ ,మనోహర్, వివిధ విభాగాధిపతులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై

చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - పలమనేరు : గత కొద్దిరోజులుగా రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను అన్ని పాఠశాలలకు ప్రకటించినప్పటికీ పలమనేరు మండలంలో కొన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు వాటిని లెక్కచేయకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరగతులు నిర్వహిస్తున్నారు అని తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో మండల విద్యాశాఖ అధికారి కి వినతిపత్రం సోమవారం అందజేశారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలను లెక్కచేయకుండా తరగతులు నిర్వహించడం చట్టరీత్య నేరం అన్నారు. ఎండల శాతం ఎక్కువగా ఉన్నందున ప్రభుతం వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ వాటిని ఉల్లంఘించి తరగతులు నిర్వహించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యొక్క గుర్తింపు రద్దుచేయాలని ఆయన అన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు వారి పర్సంటేజ్ కోసం ర్యాంకుల కోసం విద్యార్థులు ప్రాణాలు పణంగా పెట్టి తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఉంది కాబట్టి వెంటనే ఈ విధంగా నేరాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వ మరియు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాల పైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అలాగే వారి పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్లా జర్గుతున్నయని విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేని యెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దయెత్తున ధర్నాలు బందులు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పలమనేరు టౌన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్,చరణ్,బాలాజీ,వేణు, తేజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు నామినేషన్ల ఉపసంహరణతో

ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు అసెంబ్లీ స్థానానికి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ పర్వం సోమవారంతో ముగిసింది. చివరి రోజు ఇద్దరు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు తలపడనున్నారు.ఇందులో గుర్తింపు పొందిన ప్రధాన పార్టీ అభ్యర్థులు నలుగురు కాగా,రిజిస్టర్ కాబడిన పార్టీ అభ్యర్థులు ఇద్దరు,మిగిలిన 9 మంది స్వతంత్ర అభ్యర్థులుగా ఉన్నారు. సత్యవేడు పట్టణం తంబుశెట్టి వీధిలో నివసిస్తున్న జెడి రాజశేఖర్ కుమార్తె స్వతంత్ర అభ్యర్థి జెడ్డా మేఘన తమ నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకున్నారు.సోమవారం ఉదయం 11:30 గంటల సమయంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం చేరుకొని నియోజకవర్గ ఎన్నికల అధికారి నరసింహులు ద్వారా నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోగా,అలాగే కె.వి.పురం మండలం పెరుం దేశం గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి బత్తయ్య తమ నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకోవడం జరిగింది.దీంతో 15 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో తలపడుతున్నారు. వీరందరికీ ఎన్నికల గుర్తులను కూడా కేటాయించినట్టు స్థానిక అసిస్టెంట్ ఎన్నికల అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు.ఇందులో ప్రధానంగా నారాయణవనం మండలం భీముని చెరువు గ్రామానికి చెందిన టిడిపి అభ్యర్థి ఆదిమూలంకు(సైకిల్ గుర్తు), తిరుపతికి చెందిన వైయస్ఆర్సీపీ అభ్యర్థి నూక తోటి రాజేష్కు(సీలింగ్ ఫ్యాన్), సత్యవేడు మండలం రామచం ద్రాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి బాలగురవం బాబుకు(హస్తం గుర్తు), బ్రాహ్మణ తాంగేల్ గ్రామ చెందిన బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి సుప్రియ కు(ఏనుగు),స్వతంత్ర అభ్యర్థులుగా కొప్పేడుకు చెందిన కిరణ్కు(బ్యాటరీ టార్చ్),గుంటూరు తాడేపల్లికు చెందిన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ్ కుమార్కు(బావి), తిరుపతి మారుతి నగర్ చెందిన కిరణ్ కుమార్కు(బ్యాట్ మాన్) కెవిబి పురం మండలం చెందిన వెంకటాచలంకు(కుండ), కలతూరు గ్రామానికి చెందిన కోళ్ల విజయకుమార్కు(ఉంగరం), సత్యవేడు మండలం ఓబుల్రాజుకండ్రిగ గ్రామానికి చెందిన చంగయ్యకు(పనసకాయ), విశాఖపట్నం పెందుర్తి చెందిన రమేష్ బాబుకు(గన్న కిసాన్),బిఎన్ కండ్రిక చెందిన రాఘవయ్యకు(బ్యాట్),సత్యవేడు పట్టణం తంబుశెట్టి వీధికి చెందిన జె రాజశేఖర్ కు(రూమ్ కూలర్), కే వి బి పురం మండలం ఆరే గ్రామానికి చెందిన వెంకటేష్కు(క్యారం బోర్డు), వేంపల్లి కృష్ణారావుకు(పండ్ల బుట్ట) కేటాయించారు.కాగా నామినేషన్ ఉపసంహరణ పూర్తి కావడంతో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంలో తలమునకలు కానున్నారు.

చిత్తూరు అసెంబ్లీ స్థానానికి 13, పార్లమెంట్ స్థానానికి 19 మంది పోటీ

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు అసెంబ్లీ స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గురజాల జగన్మోహన్, భారత్ జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా టిక్కీ రాయల్. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా లోకనాథం, వైసీపీ అభ్యర్థిగా విజయానంద రెడ్డి, అఖిల భారత జన సంఘం అభ్యర్థిగా రమణారెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా పురుషోత్తం అన్వేష్ రియాజ్ భాష, తేజేష్ ప్రభాకర్ రెడ్డి విజయ్ కుమార్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా లోకనాథం, సమాజ్వాది పార్టీ అభ్యర్థిగా సరిత, జై భీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా రవిలు పోటీలో నిలిచారు ఇచ్చారు.

పార్లమెంట్ స్థానాలకు: త్తూరు పార్లమెంట్ స్థానానికి 19 అభ్యర్థులు పోటీలు నిలిచారు. ఈ స్థానానికి మొత్తం 21 మంది నామినేషన్ దాఖలు చేయగా సోమవారం ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో 19 అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా దగ్గు మళ్ళ ప్రసాదరావు, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జగపతి, వైసీపీ అభ్యర్థిగా రెడ్డప్ప, నేషనల్ మహాసభ పార్టీ అభ్యర్థిగా జానకి రామారావు ,సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా అభినవ్ విష్ణు, స్వతంత్ర అభ్యర్థులుగా గంగయ్య చంద్రబాబు ,నరేష్, పూర్ణచంద్ర, రమేష్, భూపతి, మధు, మహేష్, సుదర్శన్, మునికృష్ణ, మోహన్, యుగంధర్, సుధాకర్లు పోటీలో నిలిచారు.